క్లుప్తంగా

వినాయక చవితిని ఆనందంగా ఆచరించుకుందాం


ప్రసంగిస్తున్న డీఎస్పీ శ్రీలత

కదిరి: వినాయక చవితి పండుగను అన్ని మతాల వారితో కలిసి ఆనందంగా ఆచరించుకుందామని కదిరి డీఎస్పీ కె.శ్రీలత అన్నారు. గణేష్ నిమజ్జనానికి సంబంధించి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, అన్ని మతాల వారితో డీఎస్పీ శనివారం తన కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించి నిమజ్జనం తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఎప్పటిలాగానే ఈసారి కూడా (శివాలయం, ఎర్రకోట, సింహకోట, రైల్వేగణేష్) నాలుగు భారీ విగ్రహాలు మాత్రమే అలంఖాన్ వలీ మసీదు ముందు గుండా వెళ్తాయని డీఎస్పీ తెలిపారు. మిగిలిన విగ్రహాలన్నీ హిందూపూర్ సర్కిల్ మీదుగా నృసింహాలయం, చౌక్ సర్కిల్ మీదుగా కోనేరు సర్కిల్ చేరుకుంటాయన్నారు. వినాయక నిమజ్జనం ఈసారి ముత్యాలచెరువులో నిర్వహించేందుకు శాంతి కమిటీ నిర్ణయించింది. సమావేశంలో ఆర్డీఓ రాఘవేంద్ర, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, మాజీ మంత్రి షాకీర్, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, సీఐ సూర్యనారాయణ, పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


గుండువారిపల్లిలో మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

అమడగూరు: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గుండువారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని గుండువారిపల్లి, మామిడిమాకులపల్లి, కొలిమిరాళ్లపల్లి, గాజులపల్లి, సోలుకుంట్ల గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్ అందజేశారు. సమస్యలపై ఆరా తీశారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా కుల, మత, వర్గ, పార్టీ, విభేదాలు చూపకుండా ప్రభుత్వం అన్ని వర్గాలవారికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగనన్న నెరవేర్చారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నతో పాటుగా మీ బిడ్డ శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, పుట్టపర్తి మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, బత్రాజుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్‌రాజు, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, బొట్టుస్వామి, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, పెద్దప్పయ్య, లక్ష్మీపతి, బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, ఎస్‌ఐ వెంకటనారాయణ పాల్గొన్నారు.

శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ధర్మవరం: మౌలిక సదుపాయాలు కల్పించి మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. 28వ వార్డులో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదల స్వంతింటి కలను సాకారం చేసేందుకు 13వేల ఇంటి స్థలాలు మంజూరు చేశామన్నారు. మగ్గం షెడ్ కూడా నిర్మించుకునేలా 1.50సెంట్ల స్థలాన్ని జగనన్న లేఅవుట్‌లలో కేటాయించినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు నవరత్నాల పేరుతో ఇస్తున్న పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అఖండ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు సచివాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడైనా అవినీతి ఆరోపణ వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ సరితాల ఆశాబీ, వార్డు ఇన్‌చార్జ్ సరితాల బాషా, నాయకులు ఉడుముల రాము, కత్తె పెద్దన్న, బాషా, బొంత సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి
- రూ.22.50 కోట్లతో డబుల్‌రోడ్డు పనులకు భూమిపూజ


శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఎన్పీకుంట: గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో దుస్థితికి చేరిన రహదారులను అభివృద్ధి చేయడానికి సీఎం వైఎస జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కొత్త రోడ్డు (సోలార్ జంక్షన్) వద్ద నుంచి టీ.ఎస్.పల్లి వరకు 11.4కి.మీ డబుల్‌రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి శనివారం భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. సీఎం జగనన్న ఆశీస్సులతో రహదారి విస్తరణకు రూ.22.50 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. డబుల్‌రోడ్డు నిర్మాణంలో భాగంగా 4 స్లాబ్ కల్వర్టులు, 8 సింగిల్‌రో, 8 డబుల్‌రో కల్వర్టులు నిర్మించనున్నట్లు వివరించారు. డిసెంబర్ ఆఖరులోగా పనులను పూర్తి చేస్తామన్నారు. సీఎం జగనన్న సహకారంతో నియోజకవర్గంలోని మారుమూల పల్లెలకు సైతం సుమారు రూ.100 కోట్ల ఈఏపీ నిధులతో రహదారులు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రూ.3 కోట్లకు పైగా సీఎస్ఆర్ నిధులతో మండల కేంద్రంలోని సీసీ రోడ్లు నిర్మించామన్నారు. మండల కేంద్రంలోని సచివాలయ భవనాల సమీపంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ నరేంద్రకుమార్‌ను ఆదేశించారు. ఎంపీపీ ఈటిరాము, ఆర్అండ్‌బీ డీఈ శైలజ, కొత్తరంగారెడ్డి, తిమ్మారెడ్డి, రామచంద్రారెడ్డి, సర్పంచ్ విష్ణుమూర్తి, ఆదినారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సామిరెడ్డి, రామక్రిష్ణ, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష


కొండకమర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి

అమడగూరు: ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఓడిచెరువు మండలంలోని కొండకమర్లలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. వలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ఆయా కుటుంబాల్లోని వారికి బీపీ, షుగర్, మలేరియా, డెంగీ, టీబీ పరీక్షలను నిర్వహించి ప్రమాదకర స్థాయిలో ఉన్నవారిని గుర్తించి సర్వే అనంతరం నిర్వహించే వైద్య శిబిరాలకు తరలించాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి వర్తించే వ్యాధి గ్రస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఉప విభాగ వైద్యాధికారి సెల్వియా, అధికారి బాలాజీ, మండల వైద్యాధికారి కమల్‌రోహిత్ పాల్గొన్నారు.

నల్లచెరువు: కె.పూలకుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి పరిశీలించారు. వైద్యాధికారి డాక్టర్ అయినుద్దీన్, సీహెచ్ఓ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: స్థానిక గ్రామ సచివాలయం-1 పరిధిలోని గ్రామాల్లో ఎంపీడీఓ పూల నరసింహులు ఆధ్వర్యంలో శనివారం వైద్య సిబ్బంది ఇంటింటా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేని నిర్వహించారు.

ఎన్పీకుంట: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పక్కాగా చేపట్టాలని వలంటీర్లు, ఏఎన్ఎమ్‌లకు ఎంపీడీఓ ఆదినారాయణ సూచించారు. శనివారం మండల పరిధిలోని టీ.ఎస్.పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు.

సమర్థవంతంగా పని చేయాలి


ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐ కొండారెడ్డి


సీఐను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పుట్టపర్తి అర్బన్: ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచ దేశాలకు సుపరిచితమైన పుట్టపర్తిలో పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చేలా సమర్థవంతంగా పని చేయాలని పుట్టపర్తి అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కొండారెడ్డికి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. జమ్మలమడుగు రూరల్ సీఐగా పని చేస్తూ బదిలీపై పుట్టపర్తికి విచ్చేసిన కొండారెడ్డి శనివారం బాధ్యతల స్వీకరణ తర్వాత ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా కొత్త సీఐ కొండారెడ్డిని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, నెడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు నాగిరెడ్డి, లింగాల భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నర్సుల రక్షణకు చర్యలు తీసుకోండి

ప్రశాంతి నిలయం: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులు నిర్వహిస్తున్న నర్సులు, సిబ్బంది రక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం నర్సుల అసోసియేషన్ అధ్యక్షురాలు మంజులా దేవి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. జనసమూహానికి దూరంగా ఉన్న ఆస్పత్రుల్లో నర్సులు విధులు నిర్వహించే సమయాల్లో అక్కడక్కడా అసాంఘిక శక్తుల కారణంగా ఇబ్బందులు తలెత్తిన ఘటనలు జరిగాయని ఎస్పీ దృష్టికి తెచ్చారు. పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

ముదిగుబ్బ: ఉప్పలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి గ్రామానికి వెళ్లి నారాయణ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

అమడగూరు: అమడగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం కింద రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శ

తలుపుల: వైఎస్సార్‌సీపీ సేవాదళ్ ఇన్‌చార్జి డీకే బాబు(కిష్టారెడ్డి) రెండురోజుల క్రితం కారుప్రమాదంలో గాయపడ్డాడు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి, ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి, విద్యాశాఖ ఎస్ఈఆర్‌టీ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి శనివారం వెళ్లి డీకే బాబును పరామర్శించారు.

తాడిమర్రి: నాయనపల్లి గ్రామంలో పీర్ల చావిడికి రంగులు వేయడానికి రూ.25 వేలు, దాడితోటలో ఎగువ వీధి, దిగువ వీధుల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు రూ.15 వేలు నగదును శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు గరుడమ్మగారి రూపేష్‌రెడ్డి సతీమణి సునీతమ్మ విరాళంగా అందించారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

పుట్టపర్తి అర్బన్: కర్నూలు ఈఓఆర్డీగా పని చేస్తూ పుట్టపర్తి ఎంపీడీఓగా నియమితులైన నాగేశ్వరరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

కాపు సంక్షేమ సేన కమిటీ ఏర్పాటు

ముదిగుబ్బ: మండల కాపు సంక్షేమ కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా చిట్టి నారాయణస్వామి, పెనుగోలు నరేష్, ప్రధాన కార్యదర్శిగా ధర్మశెట్టి శ్రీహరి, గౌరవ సలహాదారులుగా కురిమిశెట్టి గోవిందు, కుప్పాల రామస్వామి, కార్యదర్శులుగా దశసంద్రం కిషోర్, పూల నాగేంద్ర, బళ్లారి హరి, పట్టెం అశోక్ కుమార్‌ను నియమించారు.

కందికుంటతో సహా 20 మందిపై కేసు

కదిరి టౌన్: ప్రజలకు ఆటంకం కలిగించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సహా 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ సీఐ సూర్యనారాయణ తెలిపారు. అనుమతులు లేకుండా హిందూపురం క్రాస్‌లో బైటాయించడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు.

ఆర్డీఓ కోర్టును మార్చకుండా చూడండి

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఆర్డీఓ కోర్టును పుట్టపర్తికి తరలించకుండా చూడాలని న్యాయవాదులు విన్నవించారు. శనివారం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరావు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

వార్షిక మహాసభ

కొత్తచెరువు: స్థానికశ్రీసత్యసాయి మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం వార్షిక మహాసభ జరిగింది. డీఆర్‌డీఏ పీడీ సి.నాగరాజు, ఏపీఎం, సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల పాల్గొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం ఆడిట్ నివేదిక, 2023-24 వార్షిక కార్యాచరణ ప్రణాళికలను చదివి వినిపించారు.

వినాయక విగ్రహాల పంపిణీ

కదిరి టౌన్: నామా లాడ్జ్ ఆవరణలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ సీవీ మదన్‌కుమార్ సహకారంతో శనివారం ఉచితంగా వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అధ్యక్షుడు పృథ్విరాజ్, సాయినితిన్, నాగార్జున, కిషోర్‌కుమార్, రాఘవ, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

వింత ఆకారంలో గొర్రెపిల్ల జననం

ముదిగుబ్బ: దొరిగిల్లు వద్ద గొర్రెపిల్ల వింత ఆకారంలో జన్మించింది. గొర్రెపిల్ల తల మనిషి తల ఆకారంలో ఉంది. కొద్ది సేపు మాత్రమే ప్రాణాలతో ఉంది.

నేడు దొన్నికోటలో గడప గడపకూ..

నల్లమాడ: దొన్నికోట పంచాయతీలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కన్వీనర్ కుళ్లాయినాయక్ తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

ఇంజినీర్లకు సన్మానం

కదిరి టౌన్: భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణానికి చెందిన ఇంజినీర్లను ఎస్కేయూ పాలకమండలి సభ్యులు కొమ్ము విజయ విజయభాస్కర్, విద్యుత్ ఈఈ మోసెస్ సన్మానించారు.

అనుమతులు తప్పనిసరి

కనగానపల్లి: గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు.

బత్తలపల్లి: మండపాల ఏర్పాటుకు అనుమతి అవసరని ఇన్‌చార్జ్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.